RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 371 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు



- దిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- అతిథులు అందరికీ స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది
- స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రధాన్యతలు
- వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం



## దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ

విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన అరబ్ దేశాలు

భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు

డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం

## పన్నుపై అపోహలొద్దు



- 20 శాతాన్ని సీఎం ఆమోదం మేరకు 10 శాతానికి తగ్గిస్తున్నాం
- 'క్యూర్'లో ఆస్తి పన్నుల పెంపుపై స్పష్టతనిచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు
- ఈ మేరకు బిల్లుకు సవరణ ప్రతిపాదించిన స్పీకర్.. ఆమోదించిన అసెంబ్లీ
- అపెక్స్ కౌన్సిల్‌కు మేయర్లనూ ఆహ్వానించాలని కోరిన బీజేపీ, ఎంఐఎం

హైదరాబాద్

కోర్ అర్బన్ రీజియన్‌లో పన్నులపై అపోహలు వద్దని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. ప్రతి ఏటా 20 శాతం ఆస్తి పన్నులు పెరుగుతాయనే విషయం వాస్తవం కాదన్నారు. పన్నులు ఎలా అంటే అలా పెంచడానికి వీల్లేదని, ప్రస్తుతం అమల్లో ఉన్న కంప్యూటేషన్ పద్ధతి ప్రకారమే పన్నులు పెరుగుతాయని, గరిష్టంగా 10 శాతానికి మించి పెరగవన్నారు. అది కూడా కేవలం 0.15 శాతం నివాస, 0.75 శాతం వాణిజ్య సముదాయాల మీద మాత్రమే పడుతుందని వివరించారు. శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు--2026 (క్యూర్)ను ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు చట్టం లక్ష్యాలను వివరించారు. క్యూర్ పరిధిలోని - మిగతా3లో



## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

- మోదీ సర్కార్‌కు కాంగ్రెస్ కీలక సూచనలు
- గ్లోబల్ సౌత్‌లో భారత్‌పై నమ్మకం పెంచాలన్న కాంగ్రెస్ ఇరాన్ విషయంలో ఉన్న అనుమానాలకు సమాధానం ఇవ్వాలన్న హస్తం పార్టీ
- సమ్మిట్ వివరాలపై మోదీ ప్రెస్‌మీట్ పెట్టాలని డిమాండ్
- ఇరాన్ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిందే!
- యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి

## అన్ని సౌకర్యాలు అందిస్తాం

### భక్తితో గణనాథుడిని పూజిద్దాం

- గణేశ్ మండప నిర్వాహకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఈ రివ్యూకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు హాజరు.
- గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలి
- ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలి
- హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి
- ఏసమస్యలున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది




హైదరాబాద్

గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని - మిగతా3లో

## మేం కొత్తగా పెట్టిందేమీ లేదు

- అయితే ఉండకూడనివి కూడా 22ఏ జాబితాలో పడ్డాయి
- అప్‌డేట్ కాని ధరణి కాపీనే మళ్లీ అప్‌లోడ్ చేయడంతోనే సమస్యలు
- తప్పు జరిగిన మాట వాస్తవం... కానీ సరిదిద్దుతున్నాం
- దొంగే పోలీస్‌ను దొంగా దొంగా అన్నట్టు బీఆర్ఎస్ వైఖరి
- ప్రజల ఆస్తులపై హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం
- ఏడాదిన్నరలోపే భూముల సర్వే చేస్తాం
- ధరణి ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లో భయంకర విషయాలు తేలాయి... అన్నీ 'సెట్'కు పంపాం



హైదరాబాద్

'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత 22ఏ జాబితాలో పెట్టిన భూములేవీ లేవు. మేం అధికారంలోకి వచ్చాక ఈ జాబితాను కొత్తగా తయారు చేయలేదు. 1999లో ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌ను రిజిస్ట్రేషన్ చేసినప్పుడు ఈ జాబితా అవసరం వచ్చింది. అప్పటి నుంచి కొనసాగుతోంది. 2009లో కోర్టు ఆదేశానుసారం ఈ జాబితా తయారు చేశారు. 2009--15 వరకు ఈ జాబితాపై హైకోర్టులో రెండువేల కేసులు పడ్డాయి. ఆ సమయంలో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 22ఏ జాబితా భూములను ఐదు కేటగిరీల్లో వర్గీకరించాలని చెప్పింది. కానీ, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పని చేయలేదు. ఈ నేపథ్యంలో 2017--25 వరకు హైకోర్టులో 28,611 కేసులు పడ్డాయి. దీంతో 45 రోజుల్లో ఈ జాబితా - మిగతా3లో



## ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే


- ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి
- భారత ఎన్నికల ప్రక్రియపై సీఈసీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారు
- యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపు
- 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత

## ఎప్పటిలోగా తొలగిస్తారో చెప్పాలి

- 22ఏ భూముల నుంచి ప్రజలకు ఎప్పుడు విముక్తి కల్పిస్తారు:హరీశ్‌రావు
- తప్పు జరిగిందని ఒప్పుకున్నారు.. క్షమాపణ చెప్పి గడువు ప్రకటించాలి
- తన కుటుంబంపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని నిలదీత
- 29 ఎకరాలు నావని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: ఎమ్మెల్యే పల్లా

హైదరాబాద్

రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన 22ఏ నిషేధిత భూముల సమస్యకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం రాత్రి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా బాధితులకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అబద్ధాల ప్రవాహం పారించారని ఆరోపించారు. తాను అడిగిన ఏ ప్రశ్నకూ మంత్రి సమాధానం చెప్పలేదన్నారు. డిసెంబర్ 3, 2025న - మిగతా3లో




## ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న నా తమ్ముడు సోమ గోపాల్ ధర్మపత్ని సోమా అనురాధ గార్ల కు అభినందనలు తెలుపుతూ మీ అన్న కర్నాటి



ఈరోజు 30 వసంతాల పెళ్లిరోజు జరుపుకుంటున్న పుణ్య దంపతులకు నా తమ్ముడు సోమ గోపాల్ వారి ధర్మపత్ని సోమ అనురాధ గార్లకు మీ అన్న కర్నాటి మనోహర్ అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు ఆశీర్వాదాలు తెలుపుతూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం మీరు మరిన్ని పెళ్లిరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్య బిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను అభిమానించి నా ఆత్మ మిత్రుడు నా సోదరుడు నా తమ్ముడు సోమ గోపాల్ గారికి వారి ధర్మపత్ని అనురాధ గార్లకు మరొక్కసారి అభినందనలు తెలుపుతూ ప్రస్తుతం మీరు బీసీ సమాజం కోసం బీసీల అభివృద్ధి కోసం బీసీల బ్రతుకుల కోసం బీసీలను చట్టసభలలో పంపించుట కోసం నేత కార్మికుల కోసం చేనేత కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అనుదినము అనుక్షణం ప్రతి దినము ప్రతి క్షణం పరితపిస్తూ ప్రజల కోసం నిరంతరం సేవలు చేస్తున్న నా తమ్ముడు సోమ గోపాల్ గారు మీరు రాబోయే రోజులలో కాబోయే ఎమ్మెల్యేగా లేదా ఎమ్మెల్సీగా లేదా ఎంపీగా లేదా రాజ్యసభ సభ్యులుగా ఎదగాలని కోరుకుంటూ మన నేత సమాజంలో చేనేత సమాజంలో రాజకీయంగా చాలా మటుకు ఎదగాలి నీలాంటి యువకులకు మీ అన్న గారి అండదండలు ఎప్పటికీ ఉంటావని కోరుకుంటూ ప్రస్తుతం నీవు ఏ రాజకీయ పార్టీలో లేకుండా బీసీ సమాజాని కోసం కృషి చేస్తున్న నా తమ్ముడు నీవు ఏదైనా ఒక రాజకీయ పార్టీలో చేరి ఒక కార్పొరేటర్ గా తరువాత మునిసిపల్ చైర్పర్సన్ గా అటు నుండి పై రాజకీయాలకు ఎదగాలని కోరుకుంటూ నిన్ను ఆశీర్వదిస్తూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన రాజకీయ నాయకుడు మీ కర్నాటి

## ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ గారికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఇఇఇగౌరవ పెద్దలు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ గారు ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మోహన్ భగవత్ పూర్తి పేరు మోహన్ మధుకర్ భగవత్ ఈయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘర్షణ తర్వాత 2009 మార్చ్ లో ఆరవ సర్వ సంఘ చాలక ఎంపిక అయ్యాడు, 6 వ సర్ సంఘ చాలక రాష్ట్రీయ స్వయంసేవక సంఘ వ్యక్తిగత వివరాలు జననం 11 సెప్టెంబర్ 1950 ప్రస్తుత వయసు 75 సంవత్సరములు చంద్రపూర్ బొంబాయి భారతదేశం కళాశాల నాగపూర్ వెటర్నటీ కాలేజ్ ప్రారంభ జీవితం మోహన్ మధుకర్ భగవత్ అప్పటి బొంబాయి రాష్ట్రంలోని చంద్రపూర్ లో కరహాడీ బ్రాహ్మణ మరాఠీ కుటుంబంలో జన్మించినాడు ఈయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తల కుటుంబం నుండి వచ్చారు ఈయన తండ్రి మధుకర్ రావు భగవత్ చంద్రపూర్ లోని కావ్య వాహ కార్యదర్శిగా తర్వాత గుజరాత్ లో ప్రాంత ప్రచారకంగా పనిచేశారు అతని తల్లి మాలతి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయిన రాష్ట్రీయ శ్రీక సమితి సభ్యురాలు విద్య భగవత్ పాఠశాల విద్యను లోకమాన్య తిలక్ విశ్వవిద్యాలయంలో చంద్రపూర్ లోని జనతా కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం పూర్తి చేసి నాగపూర్ లోని ప్రభుత్వ పశు వైద్య కళాశాల నుండి వెటర్నటీ సైన్సెస్ పశుసంవర్ధకంలో పట్టబదుడయ్యాడు తర్వాత వెటర్నకి సైన్సెస్ లో తన పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు నుండి తప్పుకొని తన పూర్తి సమయాన్ని 1975 చివరి నాటికి ఆర్ఎస్ఎస్ ప్రచారంగా ప్రారంభించినాడు ఆర్ఎస్ఎస్తో అనుబంధం భగవతి 1977లో మహారాష్ట్రలోని అకోలా ప్రాంతానికి ప్రచారగ్గా వెళ్లాడు నాగపూర్ విదర్భ ప్రాంతాలకు బాధ్యత వహించే సంస్థలు ఎదిగాడు అతను 1991 నుండి 1999 వరకు భారతదేశంలో అఖిల భారతీయ శారీరక ప్రముఖుగా పనిచేశారు తర్వాత అఖిల భారతీయ ప్రచార ప్రముఖుగా పనిచేశాడు 2000 సంవత్సరంలో నాలుగవసారి సంఘటన రాజేంద్ర సింగ్ ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవి నుంచి వీహెచ్ శేషాద్రి ప్రధాన కార్యదర్శి పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నప్పుడు కె ఎస్ సుదర్శన్ కొత్త చీఫ్గా భగవత్ సహకార్య వహ గా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యాడు రాష్ట్రపతి భవన్ కు ఆహ్వానం 2017 లో అప్పటి రాష్ట్రపతి ప్రాణం చేత రాష్ట్రపతి భవన్ కు అధికారికంగా ఆహ్వానించబడిన మొదటి ఆర్ఎస్ఎస్సి భగవత్ నిలిచారు 2018 సెప్టెంబర్ లో మోహన్ భగవత్ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన మూడు రోజుల సమావేశానికి అధ్యక్షత వహించెను తెలంగాణలో విజయ సంకల్ప శిబిరం మోహన్ భగవత్ 2019 డిసెంబర్ 24 25 26 తేదీలలో హైదరాబాద్ లోని మంగళంపల్లిలో మూడు రోజుల విజయ సంకల్పం శిబిరంలో పాల్గొని సరూర్నగర్ లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రజల ఉద్దేశించి ప్రసంగించిన రామజన్మభూమి భూమి పూజ 20 20 లో రామజన్మ భూమి అయిన అయోధ్య నగరంలో రామాలయ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్నారు అవార్డులు గుర్తింపులు 2017లో ప్రభుత్వ జంతు మత్స్య శాస్త్ర విశ్వవిద్యాలయం నాగపూర్ లో జరిగిన కాన్వకేషన్ కార్యక్రమంలో మోహన్ భగవత్ గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ మిగిలిన పొందాడు ఈరోజు మోహన్ భగవతి గారి జన్మదినం సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996లో న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## బోరిగాం గుట్ట సరిహద్దు ఉరి వేసుకున్న వ్యక్తి



**నిర్మల్ జిల్లా,మహన్ న్యూస్ శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం సెప్టెంబర్ 12**
నిర్మల్ జిల్లా తానూరు మండలం లో బెజ్జరుపు మారుతీ( హిప్నెల్లి గ్రామం )అనే వ్యక్తి బోరిగాం గుట్ట సరిహద్దు ప్రాంతం లో ఉరి వేసుకోవడం జరిగింది. మారుతీ తాగుడు కు బానిస అయి తాగిన మత్తు లోనే ఉరి వేసుకోవడం జరిగిందియని, మారుతీ అమ్మ,భార్య సురేఖ ఊరిలో లేకపోవడంతో, ఇంట్లో చిన్న చిన్న గొడవల కారణంగా మనస్థాపనికి గురి అయి శుక్రవారం నాడు ఉరి వేసుకున్నట్టు ఎస్. ఐ షేక్ జుబేర్ గారు తెలిపారు. మారుతీ కి ఇద్దరు పిల్లలు ఉన్నారు

## పెసరమెల్లి బాయమ్మ గారి భౌతిక గాయానికి నివాళులు అర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెసరమల్లి సురేష్ గారి మాతృమూర్తి బాయమ్మగారి భౌతికకాయానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

## నందిగామ రూరల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమైన డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు.



నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందిగామ రూరల్ మండలంలోని నాయకులతో సమావేశం అయ్యి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఈరోజు జన్మదినము జరుపుకుంటున్న నా తమ్ముడు పున్న గణేష్ నేత గారికి అభినందనలు తెలుపుతూ మీ అన్న కర్నాటి



ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న నా తమ్ముడు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మరియు ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మా పద్మశాలి ముద్దు సమాజం కోసం పరితపిస్తూ మా నేత సమాజం కోసం చేనేత సమాజం కోసం చేయూతనిస్తూ అహర్నిశలు కృషి చేస్తూ 24/7 మా పద్మశాలి జాతికి మా నేత జాతికి మా చేనేత జాతికి చేయూతనిస్తూ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రతి పద్మశాలి కుటుంబానికి ప్రతి నేత కుటుంబానికి ప్రతి చేనేత కుటుంబానికి చేయూతనిస్తూ వారి సాధక బాధలలో పాలుపంచుకుంటూ నేనున్నానని భరోసానిస్తూ ముందుకు నడిపిస్తున్న మా పద్మశాలి ముద్దుబిడ్డ ప్రస్తుతం మీరు అధికార కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకునిగా ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులుగా అందరికీ సుపరిచితులుగా మా మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కేఎల్ఆర్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారికి అత్యంత సన్నిహితునిగా కేఎల్ఆర్ గారికి ఒక కుడి భుజంగా ఒక నమ్మకస్తునిగా నమ్మిన బంటుగా వ్యవహరిస్తున్న నా తమ్ముడు గణేష్ మరి రాబోయే రోజులలో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మన తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 నుండి 60 ఎమ్మెల్యే సీట్లు పెరుగుతుండడం వలన నీవు ఒక ఎమ్మెల్యేగా ఎదగాలని మీ అన్న కోరిక ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర శాసనసభలో ప్రమాణ స్వీకారం చేస్తుంటే మీ అన్న కర్నాటి మనోహర్ చూసి ఆనందిస్తానని మనసు పూర్తిగా కోరుకుంటూ ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న నా తమ్ముడు గణేష్ గారికి మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## వినాయక ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

స్థానిక సౌండ్ బాక్సులనే వాడాలి. ముథోల్ సీఐ రవీందర్ నాయక్



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :11-9-2026** నిర్మల్ జిల్లా ముథోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ముథోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని జీఎం గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీజే సౌండ్ కారణంగా గతంలో యువకుడు మృతి చెందిన ఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహారాష్ట్రకు చెందిన డీజే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. వాటి అధిక శబ్దం వలన ఇబ్బందులు ఎదురవుతాయని, ఆరోగ్యానికి అధిక శబ్దం హానికరం అని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న స్థానిక సౌండ్ బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సౌండ్ బాక్సుల సమీపంలో చిన్న పిల్లలను తీసుకురావద్దని, తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గతంలో మండపాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే ప్రస్తుతం కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల నిర్వాహకులకు అందించిన గూగుల్ ఫామ్‌లో మండపానికి సంబంధించిన పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే డీజే సౌండ్ సిస్టమ్స్‌పై నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తాయన్నారు. మండపాల నిర్వాహకులు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్, ఎంపిడిఓ లవకూమార్ , ఆర్ఐ నారాయణరావు పటేల్, బీడీసీ అధ్యక్షుడు వరగంటి విట్టల్, కోరి సాయినాథ్, నాయకులు ఎజాజోద్దిన్ ,ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు, మండపాల నిర్వాహకులు, యువకులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :10-9-2026 నిర్మల్ జిల్లా ముథోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్.** ముథోల్ మండల్ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం గడిల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ గారి వర్ధంతి పేదలు బలహీన వర్గాల కోసం చాకలి ఐలమ్మ గారు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు సామాజిక న్యాయం కోసం మానవత్వం ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చూపిన దిగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకామని అన్నారు అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం హక్కుల కోసం పోరాడే సంకల్ప సమాజ శ్రేయస్సు కోసం నిలబడే నిబంధన అందరిలో ఉండాలని చాకలి ఐలమ్మ గారి జీవితం మనకు చాటి చెబుతుందని ముథోల్ మండల నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతున్న యాదవ్ మండల అధ్యక్షులు కోరిపోతున్న గారు మదన్ మారే నరసయ్య గంగాధర్ జగనన్న మహేష్ పాల్గొన్నారు

## లెనిన్ నగర్ బస్తిలో రోడ్ల నిర్మాణాల శంకుస్థాపన ముఖ్య గౌరవ అతిథి శ్రీ కూన శ్రీశైలం గౌడ్.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 12 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** రోడా మేస్త్రి నగర్ డివిజన్ లోని లెనిన్ నగర్ కు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో లెనిన్ నగర్ సిసి రోడ్ల నిర్మాణానికి 54 లక్షల రూపాయలు మంజూరు చేయించి ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేసినారు శనివారం రోజున. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది అని చురుకులు వేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గానికి సుమారు 50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పరిపాలన చాలా ముందంజలో ఉన్నది అని పౌరులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు మంత్రివర్యులు శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేసిన సందర్భంగా శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి రషీద్ బేగ్ డివిజన్ అధ్యక్షులు గుమస్తా మధుసూదన్ రాజారెడ్డి రవీందర్ రెడ్డి రాంనర్సయ్య సలీం రజాక్ నాగరాజ్ రవి చారి ఆదినారాయణ ఉప్పల రవి వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

## టి వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి**







**సెప్టెంబర్ 12** సంగారెడ్డి: తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి వై జె ఎఫ్) సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా జన్మదిన వేడుకలు శనివారం సంగారెడ్డి సన్ రైస్ హాస్పిటల్ పక్కన ఉన్న ఆర్ స్ట్రీట్ రెస్టారెంట్‌లో ఘనంగా నిర్వహించారు. టి వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మెహబూబ్ ఆధ్వర్యంలో గజ మాల తో సత్కరించి జన్మదిన వేడుకలు జరిపారు.. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, టి వై జె ఎఫ్ యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువత సంక్షేమం కోసం, సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మెహబూబ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి జెల్ల బాగయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొని సంతోష్ కుమార్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు


## జగ్గారెడ్డిని కలిస్తే సమస్య తీరుతుందనే నమ్మకం తో పది రోజులు కష్టపడి త్రెడ్ ఆర్ట్ తో చిత్రపటాన్ని గీసిన విద్యార్థిని శివాని





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12** తన తల్లిదండ్రులకు చెందిన రెండున్నర ఎకరాల భూమి సమస్య రెవెన్యూ అధికారుల వద్ద ఉందని, అది పూర్తయితే ఆగిపోయిన తన చార్టెడ్ అకౌంటెంట్ చదువు కొనసాగిస్తానని జగ్గారెడ్డి కి వివరించిన శివానీ జగ్గారెడ్డి కి చిత్ర పటాన్ని బహూకరించిన శివానీ... సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తానన్న జగ్గారెడ్డి చదువుకోవాలనే తపనకు ఆర్థిక ఇబ్బందులు అడ్డొచ్చాయి. కుటుంబానికి ఉన్న రెండున్నర ఎకరాల భూమి సమస్యల్లో చిక్కుకోవడంతో చదువు కొనసాగించాలా? ఆపేయాలా? అన్న సందిగ్ధంలో పడింది రాయికోడ్ మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన శివాని. అయితే సమస్యను పరిష్కరించుకుని తన చదువును కొనసాగించాలనే పట్టుదలతో ముందడుగు వేసిన ఆమె కథలో కళ కూడా ఒక భాగమైంది. కప్పాడ్ గ్రామానికి చెందిన శివాని మోడల్ స్కూల్‌లో చదువుకుంది. ప్రస్తుతం అసోసియేటెడ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్ (ూజజూా) కోర్సు చదువుతోంది. ఇప్పటికే ఫస్ట్ లెవల్ పూర్తి చేసింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా స్వగ్రామంలోనే ఉంటోంది. శివాని కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమి ఉంది. ముగ్గురు ఆడపిల్లలున్న కుటుంబంలో ఒకవైపు బీటెక్ పూర్తి చేసిన అక్క భవాని వివాహం, మరోవైపు తన చదువు కొనసాగించడం కోసం ఆ భూమే ప్రధాన ఆధారం. అయితే ఆ భూమి గత 12 సంవత్సరాలుగా వివాదంలో ఉండటంతో విక్రయించలేని పరిస్థితి ఏర్పడింది. సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. చదువు ఆపేయాలని తండ్రి సూచించినా... ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇక చదువు మానేయాలని తండ్రి శివానికి సూచించారు. కానీ చదువును మధ్యలోనే ఆపేయడం ఆమెకు ఇష్టం లేదు. భూమి సమస్య పరిష్కారమైతే వచ్చిన డబ్బుతో తన చదువును కొనసాగించవచ్చని భావించింది. తన సమస్యకు పరిష్కార మార్గం చూపగలరని భావించి జగ్గారెడ్డిని కలవాలని నిర్ణయించుకుంది. జగ్గారెడ్డిని కలిసినప్పుడు తనవంతుగా ఏదైనా బహుమతి ఇవ్వాలని అనుకుంది. చిన్నప్పటి నుంచే ఆర్ట్‌పై ఆసక్తి ఉన్న శివాని, ఏదైనా ప్రత్యేకమైన కళను నేర్చుకుని స్వయంగా బహుమతి తయారు చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం ఇంటర్నెట్ ద్వారా ఫీజు చెల్లించి థ్రెడ్ ఆర్ట్ (ధారలతో చిత్రం) తయారీని నేర్చుకుంది. పది రోజుల పాటు శ్రమించి... థ్రెడ్ ఆర్ట్ నేర్చుకున్న అనంతరం ఏకంగా పది రోజుల పాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది. చిత్రం సిద్ధమైంది. కానీ దాన్ని జగ్గారెడ్డికి ఎలా అందించాలన్నది మరో ప్రశ్నగా మారింది. చివరకు తన గ్రామానికి చెందిన పరిచయస్తుల ద్వారా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, చిమ్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్ లను సంప్రదించింది. వారి సహకారంతో శనివారం తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసే అవకాశం లభించింది. తాను పది రోజుల పాటు కష్టపడి రూపొందించిన థ్రెడ్ ఆర్ట్ చిత్రపటాన్ని జగ్గారెడ్డికి అందించింది. చిత్రం వెనుక ఉన్న అసలు కథ తెలుసుకున్న జగ్గారెడ్డి శివాని అందించిన చిత్రపటాన్ని స్వీకరించిన జగ్గారెడ్డి, ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి ఆర్ట్ ఎలా నేర్చుకుంది, ప్రస్తుతం ఏం చదువుతోంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన కుటుంబ పరిస్థితిని శివాని వివరించింది. తల్లిదండ్రులకు ఉన్న రెండున్నర ఎకరాల భూమి వివాదంలో ఉందని, రెవెన్యూ అధికారుల వద్ద సమస్య పెండింగ్‌లో ఉందని తెలిపింది. ఆ భూమి సమస్య పరిష్కారమైతే తాను తిరిగి చదువును కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకుంటానని జగ్గారెడ్డికి వివరించింది. శివాని పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి స్పందిస్తూ, భూమి సమస్యపై కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువు మధ్యలో ఆగిపోకుండా ముందుకు సాగాలని శివానిని ప్రోత్సహించారు. ఒక చిత్రపటం ఇచ్చేందుకు వచ్చిన శివాని... తన జీవితానికి దారి చూపించే భరోసాతో తిరిగి వెళ్లింది. ఆమె చేతిలోని థ్రెడ్ ఆర్ట్ ఒక బహుమతే కావచ్చు. కానీ దాని వెనుక ఉన్న చదువుకోవాలనే తపన, కుటుంబాన్ని నిలబెట్టాలనే బాధ్యత, సమస్యను పరిష్కరించుకోవాలనే పట్టుదల ఈ కలయికను ప్రత్యేకంగా నిలిపాయి.


## పెరుగు శివారెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్




పెరుగు శివారెడ్డి


పెరుగు శివారెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పెరుగు శివారెడ్డి గారి జననము 12 సెప్టెంబర్ 1920 రోజున మరణము, 6 సెప్టెంబర్ 2005 భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్కు చెందిన ఒక ప్రఖ్యాత్య నేత్ర వైద్యుడు పుట్టింది 12 సెప్టెంబర్ 1920 మరణము 6 సెప్టెంబర్ 2005 వయస్సు 84 సంవత్సరంలో వృత్తి కంటి వైద్యుడు ఆయన 1946లో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఎంబిబిఎస్ డిగ్రీ పూర్తి చేసి 1952 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి నేత్ర వైద్యంలో ఎంఎస్ డిగ్రీని పొంది నేత్ర వైద్యం నిపుణుడిగా ప్రత్యేకతను సాధించాడు ఆ వెంటనే ఆయన వైద్య వృత్తిని ప్రారంభించి హైదరాబాద్లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో చేరారు గుండెపోటుతో మరణించే వరకు ఆయన హైదరాబాదులోని సరోజినీ దేవి కంటూ ఆసుపత్రికి డైరెక్టర్ గా పని చేసినాడు ఆయన 1964లో భారత దేశంలో మొట్టమొదటి కంటి బ్యాంక్ అయిన టి ఎల్ కపోడియా కంటి బ్యాంకును స్థాపించాడు ఆయన అంతర్జాతీయ సదస్సులలో సుమారు 200 పత్రాలను సమర్పించారు పేదలకు అవసరమైన వారికి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి వైద్య సహాయం అందించడానికి ఆయన 500 పైగా కంటి శివరాలను నిర్వహించాడు కంటి శుక్లాం ఆపరేషన్లు చేయడంలో ఆయన నైపుణ్యం వేగం మరియు శాఖ సత్యానికి ప్రసిద్ధి చెందాడు, 2,50,000, వరకు పైగా కంటి శుక్లాం ఆపరేషన్లు పూర్తిచేసి ఒకే వైద్యుడు చేసిన అత్యధిక ఆపరేషన్లు ప్రపంచ రికార్డును ఆయన కలిగి ఉన్నారు ఆయన భారత ప్రభుత్వం నుండి 1982 మరియు 1971 మరియు 1977 లలో వరుసగా డాక్టర్ బి.సి రాయి అవార్డు పద్మశ్రీ మరియు పద్మభూషణ్ పురస్కారాలు అందుకున్నాడు 990లో కర్నూల్ లో స్థాపించబడిన ప్రభుత్వ కంటి ఆసుపత్రికి ఆయన పేరు పెట్టారు ప్రముఖ తెలుగు నటుడు చిరంజీవి కంటి బ్యాంకు స్థాపన మరియు కార్యకలాపాల కోసం ఆయన సలహా మరియు సహాయం కోరారు ఈరోజు స్వర్గీయ పెరుగు శివారెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత్ ఫ్యూర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## స్వరూపానంద సరస్వతి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు స్వరూపానంద సరస్వతి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం స్వరూపానంద సరస్వతి జన్మనామం పోతిరాం ఉపాధ్యాయ జననము, 2 సెప్టెంబర్ 1924 రోజున మరణము 11 సెప్టెంబర్ 2022 భారతీయ హిందూ ఆధ్యాత్మిక గురువు సన్యాసి ఐద్వత వేదాంత సాంప్రదాయానికి చెందిన ప్రముఖం మత పెద్ద ఆయన ఒకేసారి ద్వారకా శారదా పీఠం జ్యోతిర్మఠం అనే రెండు శంకరాచార్య పీఠాల పీఠాధిపతిగా వ్యవహరించినాడు ఆదిశంకరాచార్యులు స్థాపించిన నాలుగు ప్రధాన మఠాలలో రెండింటికి ఏకకాలంలో నాయకత్వం వహించిన అరుదైన శంకరాచార్యులలో ఆయన ఒకరు భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న అనంతరం సన్యాసాన్ని స్వీకరించి వేదాంత ప్రచారం ధార్మిక సంస్కరణ లు గో సంస్కరణ గంగా పరిరక్షణ హిందూ ధార్మిక సాంప్రదాయాల పరిరక్షణ కోసం కృషిచేసిన జననం పోతిరం ఉపాధ్యాయ, 2 సెప్టెంబర్ 1924 దిగోరి సీయోని జిల్లా సెంట్రల్ ప్రెవెన్సీస్ అండ్ బే రార్ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 11 సెప్టెంబర్ 2022 వయస్సు 98 సంవత్సరములు మరణ స్థలము పరమహంసి గంగా ఆశ్రమం నర్సింగ్పూర్ మధ్యప్రదేశ్ భారతదేశం ద్వారకా శారదా పీఠం 1982 నుండి 2022 వరకు ప్రారంభ జీవితం స్వరూపానంద సరస్వతి, 2 సెప్టెంబర్ 1924 రోజున అప్పటి సెంట్రల్ ప్రైసెస్ అండ్ బె రార్ లోని సీయోని జిల్లాలోని దిగోరి గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు ఆయన జన్మనామం పోతిరాం ఉపాధ్యాయ చిన్న వయస్సు నుంచి సంస్కృతం హిందూ శాస్త్రాలు వేదాల పట్ల ఆసక్తి కనపరిచారు అదే సమయంలో భారత స్వాతంత్రోద్యమ ప్రభావంతో జాతీయోద్యమ కార్యక్రమాలలో కూడా పాల్గొన్నారు అప్పటికి ఆయన వయసు కేవలం 19 సంవత్సరాలు ఉద్యమంలో పాల్గొన్నందుకు బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను అరెస్ట్ చేసి కొంతకాలం కారాకార శిక్ష విధించింది ఈ కారణంగా ఆయనను జైలు వాలే స్వామీజీ అని పిలిచేవారు సన్యాస జీవితం స్వాతంత్ర ఉద్యమం అనంతరం ఆయన ఆధ్యాత్మిక జీవితాన్ని ఎంచుకున్నాడు హిందూ సన్యాస సాంప్రదాయంలో ప్రవేశించి స్వరూపానంద సరస్వతి అనే సన్యాస నామాన్ని స్వీకరించారు ఆయన అద్వైత వేదాంతం ఉపనిషత్తులు భగవద్గీత వేదాలపై లోతైన అధ్యయనం చేశాడు అనంతరం దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ధర్మ ప్రచారం వేదాంత బోధన హిందూ సాంప్రదాయాల ప్రచారానికి కృషి చేశాడు. ఆయన రామరాజ్య పరిషత్ అధ్యక్షునిగా ఉన్నాడు 1954 నుండి 1970 మధ్యకాలంలో గోవధ నిషేధం కోసం మూడు సార్లు జైలుకు వెళ్లాడు ఆచార్యుడిగా 1982లో ఆయన ద్వారక శారదా పీఠం శంకరాచార్యుడిగా నియమితులు అయ్యారు తరువాత 1989 లో జ్యోతిర్మఠ శంకరాచార్య పీఠానికి కూడా అధిపతిగా బాధ్యతలు స్వీకరించినాడు దీంతో ఆది శంకరాచార్యులు స్థాపించిన నాలుగు ప్రధాన పీఠాలలో రెండింటికీ ఈక కాలంలో శంకరాచార్యుడిగా వ్యవహరించిన ప్రముఖ ఆధ్యాత్మిక నాయకుడిగా ఆయన గుర్తింపు పొందాడు మరణము స్వరూపానంద స్వామి 11 సెప్టెంబర్ 2022 రోజున నర్సింగ్పూర్ జిల్లాలోని జ్యోతిష్యవర్ ఆశ్రమంలో తన 98 సంవత్సరాల వయసులో మరణించినాడు ఆయన మరణం భారతదేశంలోని హిందూ మతపరమైన వర్గాలు వివిధ రాజకీయ నాయకులు భక్తులలో తీవ్ర సంతాపాన్ని కలిగించింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా దేశవ్యాప్తంగా అనేకమంది ప్రముఖులు ఆయనకు నివాళు లర్పించారు గౌరవాలు గుర్తింపులు స్వరూపానంద సరస్వతి తన ఆధ్యాత్మిక సేవలు కారణంగా దేశవ్యాప్తంగా అనేక మత సంస్కృతిక సంస్థల నుండి గౌరవాలు అందుకున్నారు వేదాంత బోధకుడిగా శంకరచారుడిగా ధార్మిక నాయకుడిగా ఆయనకు విశేష గౌరవం లభించింది ఈరోజు స్వరూపానంద సరస్వతి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## బి బుతి భూషణ్ బందోపాధ్యాయ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళు లర్పిస్తూ కర్నాటి మనోహర్




బిభూతి భూషణ్ బందోపాధ్యాయ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బందోపాధ్యాయ గారి జననము 12 సెప్టెంబర్ 1894 రోజున మరణము, 1 నవంబర్ 1950 రోజున బెంగాలీ భాషలు ఒక భారతీయ నవలా రచయిత మరియు కథా రచయిత అతని అత్యంత ప్రసిద్ధ రచనలు ఆత్మకథ నవల పార్టీ అపరాధితో అజయుడు చందేరు పహార్ చంద్రుని పర్వతం మరియు అడవికి సంబంధించినది పుట్టింది 12 సెప్టెంబర్ 1894 మురతిపూర్ బెంగాల్ ప్రెసి డెన్సి బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 1 నవంబర్ 1950 వయస్సు 56 సంవత్సరాలు మరణ స్థలము ఘాట్ షీలా బీహార్ భారతదేశం పౌరసత్వం భారతదేశ సురేంద్రనాథ్ కళాశాల వృత్తులు రచయిత నవల రచయిత గేయ రచయిత జీవిత భాగస్వామి గౌరీదేవి రామ చటోపాధ్యాయ పిల్లలు తారాబాయి బందు ఉపాధ్యాయ తల్లిదండ్రులు మహానంద బందోపాధ్యాయ మృణాళిని దేవి తల్లి రక్షణ వృత్తి ప్రముఖ రచనలు పతేర్ పాంచాలి అరణ్యక ఆదర్శ హిందూ హోటల్ జనేలు నియమించుకోండి చందర్పహర్ ప్రముఖ అవార్డులు రవీంద్రా పురస్కార్ మరణ అనంతరం 1951 ప్రారంభ జీవితం మరియు విద్య బందోపాధ్యాయ కుటుంబం ఆధునిక పశ్చిమబెంగాల్లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఉన్న బషీర్ హార్ట్ సమీపంలోని పానీ తార్ గ్రామంలో ఉద్భవించింది బందు ఉపాధ్యాయ ముత్తాత ఒక ఆయుర్వేద వైద్యుడు చివరికి ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బన గ్రామ్ ప్రస్తుతం లోని గోపాల్ నగర్ సమీపంలో ఉన్న బ్యారక్పూర్ గ్రామంలో స్థిరపడ్డారు అయితే బందోపాధ్యాయ నాడియా లోని కళ్యాణి సమీపంలో ఉన్న మృతి పూర్ గ్రామంలోని తన మేనమామ ఇంట్లో జన్మించినాడు అతని తండ్రి మహానంద బందోపాధ్యాయ వృత్తిరీత్యా సంస్కృతిక పండితులు మరియు కథకుడు బందోపాధ్యాయ మహానంద మరియు అతని భార్య మృలాలిని ఆరుగురు పిల్లలను పెద్దవాడు అతని బాల్య గృహం పశ్చిమబెంగాల్లోని ఉత్తర 24 వరగణాల జిల్లాలోని మన గ్రామం ప్రస్తుతం భంగవ్ లోని గోపాల్ నగర్ సమీపంలో ఉన్న బేరక్పూర్ గ్రామంలో ఉండి 5వ తరగతి నుండి బందోపాధ్యాయ బ్రిటిష్ ఇండియాలోని పురాతన విద్యాసంస్థలలో ఒకటైన ఘోంగా ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు మరియు ప్రతిభావంతుడైన విద్యార్థిగా పరిగణించబడ్డారు ప్రవేశ మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో మొదటి డివిజన్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత బందోపాధ్యాయ కలకత్తాలోని సురేంద్రనాథ్ కళాశాలలో అప్పటి రిపన్ కళాశాల అర్థశాస్త్రం చరిత్ర మరియు సంస్కృతంలో తన అండర్ గ్రాడ్యుయే డిగ్రీని పూర్తి చేశాడు అతను మాస్టర్ డిగ్రీ ఎంఏ మరియు లా తరగతులలో ప్రవేశం పొందాడు కానీ కలకత్తా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులో చేరడానికి ఆర్థిక సో మత లేకపోవడంతో హుగ్లీలోని జాంగిబారాలు ఉన్న జాంగిబార డీఎన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరాడు కెరీర్ రచయిత కాకముందు బందోపాధ్యాయ తనను తన కుటుంబాన్ని పోషించుకోవడానికి రకరకాల పనులు చేశాడు ఆయన మొదటి ఉద్యోగం ఉపాధ్యాయుడిగా కానీ ఆయన గోరక్షిని సభకు పర్యాటక ప్రచారకర్తగా ఆ తరువాత కేలాత్ చంద్ర ఘోషకు కార్యదర్శిగా కూడా పనిచేశాడు ఈ పదవిలో భాగంగా ఆయన భాగల్పూర్ ఎస్టేట్ ను కూడా నిర్వహించారు తన కుటుంబానికి చదువు చెపుతున్నప్పుడు సంగీతం మరియు దాతృత్వంలో ప్రముఖుడైన కే లాట్ చంద్రతో మెమోరియల్ హైస్కూల్లో కూడా బోధించినాడు చివరికి బంధు ఉపాధ్యాయ తన స్వగ్రామానికి తిరిగి వచ్చారు ఆయన గోపాల్ నగర్ హరి పద సంస్థలు ఉపాధ్యాయుడుగా పని చేయడం ప్రారంభించాడు తన మరణం వరకు తన సాహిత్య కృషితో పాటు ఈ వృత్తిని కొనసాగించినాడు ఆయన జార్ఖండ్లోని ఘాటు శిల పట్టణంలో నివసిస్తున్నప్పుడు ఫాతేర్ పాంచాలిని రాశి ప్రచురించారు మరణము బందోపాధ్యాయ, 1 నవంబర్ 1950 రోజున ఘాటు శిలలు మరణించినాడు మరణానికి కారణం గుండెపోటుగా గుర్తించారు ఘాట్ షీలలోని అతని ఇంటిని అతని భార్య పేరు మీద గౌరీ కుంజ్ అని పేరు పెట్టారు దీనిని ఝార్ఖండ్ ప్రభుత్వం సంరక్షించింది ఈ రోజు బందోపాధ్యాయ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి ఆవాదహిత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## హైదరాబాద్ సెల్ఫోన్ రిపేర్ కోసం వెళ్లిన యువతి.. ఊహించని ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు..

**మహాన్ న్యూస్ ప్రతినిధి.** ఫోన్ రిపేర్ చేయించుకుని గంటలో వచ్చేస్తా.. అని ఆఫీసులో పర్మిషన్ తీసుకుని వెళ్లిన ఆ యువతి.. ఊహించని ప్రమాదంలో మృత్యుఒడికి చేరుకుంది. హైదరాబాద్ అమీర్పేటలో ఆర్టీసీ బస్సు రూపంలో వచ్చిన మృత్యువు ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. బంజారాహిల్స్ నుంచి అమీర్పేటకు ర్యాపిడోపై వెళ్తుండగా అసలేం జరిగింది? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. హైదరాబాద్‌లో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆఫీసులో కాసేపు పర్మిషన్ తీసుకుని సెల్‌ఫోన్ బాగు చేయించుకునేందుకు బయటకు వెళ్లిన ఓ యువతిని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. ఆమె ప్రయాణిస్తున్న బైక్‌ను ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన హేమదుర్గ (26) ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చింది. నగరంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో బస చేస్తూ, బంజారాహిల్స్‌లోని ప్రముఖ కార్ల షోరూమ్‌లో ఉద్యోగం చేస్తుంది. విధి నిర్వహణలో భాగంగా రోజూలాగే ఆఫీసుకు వచ్చిన ఆమె.. తన మొబైల్ ఫోన్ పాడవడంతో దాన్ని రిపేర్ చేయించుకోవాలని భావించింది. క్షణాల్లో ముంచుకొచ్చిన మృత్యువు సెల్ఫోన్ బాగు చేయించుకుని త్వరగానే తిరిగి వచ్చేస్తానని ఆఫీసులో పర్మిషన్ తీసుకున్న హేమదుర్గ.. అమీర్పేట వెళ్లేందుకు ర్యాపిడో బైక్ను బుక్ చేసుకుంది. ఆ బైక్పై అమీర్పేట బిగ్బజార్ వెనుక గేట్ సమీపానికి చేరుకోగానే, వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు బైక్ను బలంగా ఢీకొట్టింది. ఈ ఊహించని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హేమదుర్గ రక్తపు మడుగులో పడి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. బైక్ నడుపుతున్న వ్యక్తి కూడా ఈ ఘటనలో గాయపడ్డాడు.



మహాన్ న్యూస్

## బీసీ కులగణన వెంటనే చేపట్టాలి -- జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

**నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీసీల ధర్మపోరాట దీక్ష**







**నిర్మల్, సెప్టెంబర్ 11**: దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణనలో బీసీ కులగణనను వెంటనే చేపట్టి, బీసీల అన్ని ఉపకులాలను పూర్తిస్థాయిలో లెక్కించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీసీల ధర్మపోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, జిల్లా నాయకులు మ్యాక ప్రేమ్ కుమార్, పురస్తు శంకర్ గార్లు మాట్లాడుతూ:-దేశ జనాభాలో బీసీలు గణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికీ, వారి కచ్చితమైన జనాభా, ఉపకులాల వారీగా సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై పూర్తి స్థాయి గణాంకాలు అందుబాటులో లేవని తెలిపారు. బీసీల జనాభా ఎంత ఉందో శాస్త్రీయంగా, పారదర్శకంగా తెలుసుకోవడానికి కులగణన అత్యంత అవసరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీలను ప్రత్యేకంగా లెక్కించడంతో పాటు, ప్రతి బీసీ ఉపకులాన్ని కూడా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉపకులాల వారీగా జనాభా వివరాలు అందుబాటులోకి వస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం మరియు రిజర్వేషన్ల విషయంలో సామాజిక న్యాయాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. "బీసీల జనాభా ఎంతో తెలుసుకోకుండా, వారి అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు ఎలా రూపొందిస్తారు? అని ప్రశ్నించారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్‌ను గుర్తించి, ఆలస్యం చేయకుండా జనగణనలో బీసీ కులగణనను చేర్చాలని కోరారు. బీసీ కులగణన అనేది కేవలం ఒక కులానికి సంబంధించిన అంశం కాదని, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మరియు రాజ్యాంగబద్ధమైన హక్కులకు సంబంధించిన అంశమని నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీ కులగణనకు స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని, బీసీ ఉపకులాలన్నింటినీ పూర్తిస్థాయిలో లెక్కించి అధికారిక గణాంకాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. ఈ ధర్మపోరాట దీక్షలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరవేణి నర్సగౌడ్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్ సోన్ మండల అధ్యక్షులు మ్యాక ప్రేమ్ కుమార్ నాయకులు పురస్తు శంకర్ మేడిచెల్మ రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ రూరల్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ బీజేపీ నాయకులు దావ సాయన్న కాంగ్రెస్ నాయకులు సాలోకే కృష్ణ బీసీ నాయకులు అంబదాస్ లక్ష్మీనారాయణ వెంకట్ గౌడ్ తోట కుమార్ సిద్ధార్థ్ లక్మన్ పడాల రాజేందర్ గౌడ్ మల్లోల శ్రీనివాస్ ఆయుష్ ఓం ప్రకాష్ మాసయ్య ప్రభాస్ శివ తదితర బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు బీసీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ దీక్షలకు సంఘీభావంగా దళిత సంఘాల రాష్ట్ర నాయకులు మూడుసు సత్యనారాయణ గారు పాల్గొనడం జరిగింది.

## మల్లన్న దేవాలయ వద్ద ఉన్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్.



**మహా న్ న్యూస్ సెప్టెంబర్ 12 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** జగదీర్ గుట్ట డివిజన్ మగ్గదం నగర్ పొలాల బస్తీలో వెలసిన మల్లన్న స్వామి ఆలయం రహదారి సిసి రోడ్డు పనులకు శనివారం బి ఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం సుమారు 6 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల పనులను మంజూరు చేయించడం జరిగినది అని తెలిపారు ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువజన నాయకులు కొలుకల జైహింద్ బిజెపి నాయకులు పున్నారెడ్డి స్థానిక నాయకులు దేహి కృషి భాస్కర్ రెడ్డి రాములు, రాజు భాస్కర్ ప్రేమ్చందర్ రెడ్డి వేణుగోపాల్ దేవేందర్ అర్జున్ డి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితో అల్లాడి పోతున్న రైతన్నలకు దాహం తీర్చిన కురిసిన నీటి బిందువులు.



**మహన్ న్యూస్ తెలుగు దిన పత్రిక. తేది:** 12-9-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండల ప్రతినిధి. గత రెండు నెలలుగా ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురువలేక ఎప్పుడెప్పుడా అని ఆకాశం వైపు ఎదురు చూస్తు, వర్షాల కోసం అలసి పోయిన రైతన్నలకు చివరికి శరధృతువు కాలంలో నైరుతి రుతుపవనాలు జూన్ నెలలో ప్రారంభమై అక్టోబర్ నెల చివరి వరకు ముగిసే సమయంలో రైతులు పండించే పంటలు ఎండిపోతున్న తరుణంలో కురుస్తున్న వర్షం. వాతావరణ శాఖ నిపుణులు చూపించిన ప్రకారం ఈ నెల ( 12 నుంచి 20 మధ్య కాలంలో) అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.గత రెండు రోజుల నుంచి వివిధ ప్రాంతాల్లో దక్షణ, తూర్పు, పశ్చిమ భారతదేశంలో కురుస్తున్న ఈ వర్షంతో రైతులు పండించే పంటలకు కొంత మేరకు ఊరట కలిగించింది.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**మహాను న్యూస్ సెప్టెంబర్ 12 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి మాజీ కార్పొరేటర్ శ్రీ కేఎం గౌరీష్, శ్రీ గిరిధర్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడినది ఈ సమావేశంలో పార్టీ బలోపేతం ప్రజా సమస్యల పరిష్కారం బూత్ సాయి కార్యక్రమాల విస్తరణ అలాగే రానున్న ఎన్నికల కార్యచరణ పై కార్యకర్తలు దిశా నిర్దేశం చేశారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ విజయాన్ని కి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని తెలియపరిచారు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్.

## జగ్గారెడ్డిని కలిస్తే సమస్య తీరుతుందనే నమ్మకం తో పది రోజులు కష్టపడి త్రెడ్ ఆర్ట్ తో చిత్రపటాన్ని గీసిన విద్యార్థిని భవాని





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12** తన తల్లిదండ్రులకు చెందిన రెండున్నర ఎకరాల భూమి సమస్య రెవెన్యూ అధికారుల వద్ద ఉందని, అది పూర్తయితే ఆగిపోయిన తన చార్టెడ్ అకౌంటెంట్ చదువు కొనసాగిస్తానని జగ్గారెడ్డి కి వివరించిన భవాని జగ్గారెడ్డి కి చిత్ర పటాన్ని బహూకరించిన భవాని... సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తానన్న జగ్గారెడ్డి చదువుకోవాలనే తపనకు ఆర్థిక ఇబ్బందులు అడ్డొచ్చాయి. కుటుంబానికి ఉన్న రెండున్నర ఎకరాల భూమి సమస్యల్లో చిక్కుకోవడంతో చదువు కొనసాగించాలా? ఆపేయాలా? అన్న సందిగ్ధంలో పడింది రాయికోడ్ మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన భవాని. అయితే సమస్యను పరిష్కరించుకుని తన చదువును కొనసాగించాలనే పట్టుదలతో ముందడుగు వేసిన ఆమె కథలో కళ కూడా ఒక భాగమైంది. కప్పాడ్ గ్రామానికి చెందిన భవాని మోడల్ స్కూల్‌లో చదువుకుంది. ప్రస్తుతం అసోసియేటెడ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్ (ూజజూ) కోర్సు చదువుతోంది. ఇప్పటికే ఫస్ట్ లెవల్ పూర్తి చేసింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా స్వగ్రామంలోనే ఉంటోంది. భవాని కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమి ఉంది. ముగ్గురు ఆడపిల్లలున్న కుటుంబంలో ఒకవైపు బీటెక్ పూర్తి చేసిన అక్క భవాని వివాహం, మరోవైపు తన చదువు కొనసాగించడం కోసం ఆ భూమే ప్రధాన ఆధారం. అయితే ఆ భూమి గత 12 సంవత్సరాలుగా వివాదంలో ఉండటంతో విక్రయించలేని పరిస్థితి ఏర్పడింది. సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. చదువు ఆపేయాలని తండ్రి సూచించినా... ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇక చదువు మానేయాలని తండ్రి భవాని కి సూచించారు. కానీ చదువును మధ్యలోనే ఆపేయడం ఆమెకు ఇష్టం లేదు. భూమి సమస్య పరిష్కారమైతే వచ్చిన డబ్బుతో తన చదువును కొనసాగించవచ్చని భావించింది. తన సమస్యకు పరిష్కార మార్గం చూపగలరని భావించి జగ్గారెడ్డిని కలవాలని నిర్ణయించుకుంది. జగ్గారెడ్డిని కలిసినప్పుడు తనవంతుగా ఏదైనా బహుమతి ఇవ్వాలని అనుకుంది. చిన్నప్పటి నుంచే ఆర్ట్‌పై ఆసక్తి ఉన్న భవాని , ఏదైనా ప్రత్యేకమైన కళను నేర్చుకుని స్వయంగా బహుమతి తయారు చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం ఇంటర్నెట్ ద్వారా ఫీజు చెల్లించి థ్రెడ్ ఆర్ట్ (ధారలతో చిత్రం) తయారీని నేర్చుకుంది. పది రోజుల పాటు శ్రమించి... థ్రెడ్ ఆర్ట్ నేర్చుకున్న అనంతరం ఏకంగా పది రోజుల పాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది. చిత్రం సిద్ధమైంది. కానీ దాన్ని జగ్గారెడ్డికి ఎలా అందించాలన్నది మరో ప్రశ్నగా మారింది. చివరకు తన గ్రామానికి చెందిన పరిచయస్తుల ద్వారా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, చిమ్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్ లను సంప్రదించింది. వారి సహకారంతో శనివారం తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసే అవకాశం లభించింది. తాను పది రోజుల పాటు కష్టపడి రూపొందించిన థ్రెడ్ ఆర్ట్ చిత్రపటాన్ని జగ్గారెడ్డికి అందించింది.

చిత్రం వెనుక ఉన్న అసలు కథ తెలుసుకున్న జగ్గారెడ్డి భవాని అందించిన చిత్రపటాన్ని స్వీకరించిన జగ్గారెడ్డి, ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి ఆర్ట్ ఎలా నేర్చుకుంది, ప్రస్తుతం ఏం చదువుతోంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన కుటుంబ పరిస్థితిని భవాని వివరించింది. తల్లిదండ్రులకు ఉన్న రెండున్నర ఎకరాల భూమి వివాదంలో ఉందని, రెవెన్యూ అధికారుల వద్ద సమస్య పెండింగ్‌లో ఉందని తెలిపింది. ఆ భూమి సమస్య పరిష్కారమైతే తాను తిరిగి చదువును కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకుంటానని జగ్గారెడ్డికి వివరించింది. భవాని పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి స్పందిస్తూ, భూమి సమస్యపై కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువు మధ్యలో ఆగిపోకుండా ముందుకు సాగాలని భవాని ని ప్రోత్సహించారు. ఒక చిత్రపటం ఇచ్చేందుకు వచ్చిన భవాని ... తన జీవితానికి దారి చూపించే భరోసాతో తిరిగి వెళ్లింది. ఆమె చేతిలోని థ్రెడ్ ఆర్ట్ ఒక బహుమతే కావచ్చు. కానీ దాని వెనుక ఉన్న చదువుకోవాలనే తపన, కుటుంబాన్ని నిలబెట్టాలనే బాధ్యత, సమస్యను పరిష్కరించుకోవాలనే పట్టుదల ఈ కలయికను ప్రత్యేకంగా నిలిపాయి.

# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు



బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు 2026ను భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అధికారికంగా ప్రారంభించారు. సందర్భంగా మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సమస్యల పరిష్కారం దిశగా బాధ్యతలు తీసుకునేందుకు భారత్? సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదని ప్రధాని ఉద్ఘాటించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ గవర్నెన్స్ మెరుగుపరచడానికి 10 సూత్రాలతో కూడిన ఒక సమగ్ర రోడ్‌మ్యాప్‌ను ప్రధాని మోదీ ప్రతిపాదించారు.

"మీ అందరికీ స్వాగతం పలకడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రాధాన్యతలు. వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఈ దార్శనికతను దృష్టిలో ఉంచుకొని, 350 కిపైగా సమావేశాలు నిర్వహించాం. సుమారు 30 నగరాల్లో మీ బృందాలకు స్వాగతం పలికే అ వకాశం మాకు లభించింది. బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ఇందులోని సభ్యదేశాల ప్రజలకు మనం భరోసా కల్పించాలి. పరస్పర సహకారంతో బ్రిక్స్ దేశాలు మరి అభివృద్ధి చెందాలి. ముఖ్యంగా అంతర్జాతీయ సమస్యలకు మనం పరిష్కారం చూపించాల్సి ఉంది. మనం వేసే ప్రతి అడుగులో మానవాభివృద్ధే కాలం కావాలి. అంతేకాదు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా సంస్కరణలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఘర్షణలను పరిష్కారం చూపించాలి. ఇందుకోసం మనం ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. అలాగే ఏఐ, సైబర్ స్పేస్?, బయోటెక్నాలజీ రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలి. అంతేకాదు గ్లోబల్ సౌత్ దేశాలకు దిశానిర్దేశం చేయాలి' అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదు!**

"మనం బ్రిక్స్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇదొక చారిత్రాత్మక మైలురాయి. మానవ జీవితంలో 20ఏళ్ల వయస్సు అనేది పరిణితి, బాధ్యతతో కూడిన ఒక కొత్త దశకు నాంది పలుకుతుంది. ఇది బాధ్యతలు, ఆకాంక్షలతో ముడిపడే, సామర్థ్యాలను కొత్త దిశను కనుగొనే దశ. నేడు బ్రిక్స్ కూడా సరిగ్గా ఇలాంటి పరిణితి చెందిన దశలోనే ఉంది. మనం ఒకరి దృక్పథాలను మరొకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. మన విధానం ఎవరికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలుపుకుపోవడమే మన లక్ష్యం. ఇప్పుడు బ్రిక్స్? దేశాల ఐక్యతను, ఏకాభిప్రాయాన్ని ప్రపంచ వేదికపై స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైంది."

**సంస్కరణలు చేపట్టాల్సిందే!**

రానున్న 20 ఏళ్ల కోసం ఒక సరికొత్త, ప్రతిష్ఠాత్మకమైన ఎజెండాను రూపొందించాలని ప్రధాని మోదీ బ్రిక్స్? దేశాలకు పిలుపునిచ్చారు. "బ్రిక్స్ అధ్యక్ష పదవి ఏటా మారుతున్నప్పటికీ, అది మన సంస్థాగత వేగానికి ఆటంకం కలగకూడదు. ఇందుకోసం మన ఒక ప్రత్యేకమైన పర్యవేక్షణ వ్యవస్థను (ట్రోయ్కా-తీశీఱఋ ఖతీతీఋఅస్త్రవఎవత్) ఏర్పాటు చేయాలి. దీని వల్ల ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కలుగుతుంది. అలాగే ప్రతి నిర్ణయానికి సంబంధించిన నోడల్ పాయింట్, కాలపరిమితి, పని ఎంత వరకు వచ్చిందో రికార్డు చేయడానికి ఒక సురక్షితమైన రిపోజిటరీ (డిజిటల్ స్టోరేజ్)ని ఏర్పాటు చేయాలి" అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ మరింత బలోపేతం**

"బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రపంచ సంస్కరణల కోసం మనం ఒక మార్గాన్ని కూడా సుగమం చేయాలి. ప్రస్తుత ప్రపంచ పాలనా విధానం (గ్లోబల్ గవర్నెన్స్) నిర్మాణం ఒక పిరమిడ్?లా ఉంది. అధికారం, నిర్ణయాధికారాలు కేవలం పైనున్న కొన్ని దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. కింది శ్రేణిలో ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితమవుతున్నప్పటికీ, వాటిని మార్చగల శక్తి వాటికి లేదు. అందుకే ఈ పద్ధతి మారాలి. ఇందుకోసం సంస్కరణలు చేపట్టాలని" మోదీ పేర్కొన్నారు.

**ఉమ్మడి ప్రకటన**

కాగా, ఈ రోజు బ్రిక్స్ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి ప్రకటన చేయనున్నాయి. శనివారం జరిగిన సుదీర్ఘమైన చర్చల తర్వాత బ్రిక్స్ దేశాలు ఓ ఏకాభిప్రాయానికి వచ్చాయి. పలు వివాదాస్పద అంశాలపై భేదాభిప్రాయాలు వ్యక్తమయినప్పటికీ, భారత్? నిరంతర చర్చలు, సంప్రదింపుల ద్వారా సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ మధ్య ప్రాంతీయ, భౌగోళిక, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, వారంతా ఒకే వేదికపైకి వచ్చి ఈ ఉమ్మడి ప్రకటనకు అంగీకరించేలా చేయడంలో భారత్ విజయం సాధించింది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551